ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 15 నవంబర్, 2025 | పేజీలు : 06


# నేటి బాలలే దేశ ప్రగతికి మూలాలు

## ఎస్పీ శరత్ చంద్ర పవర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నేటి బాలలే దేశ ప్రగతికి మూలాలు అని అభివృద్ధి లో పరుగులు పెడుతున్న నేటి కంప్యూటర్ యుగంలో పోటీ పడవలసిన వయసులోనే మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు. బాల్యం ఎంతో అందమైనదని ఈ పరిస్థితుల్లో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమ శిక్షణ తో చదువుపై దృష్టి సారించాలని సూచించారు. శుక్ర వారం బాలల దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పిము ఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ మాదకద్ర వ్యాలు సేవించడం ఆరోగ్యంపై ప్రభా వితం, సామాజిక అసమానత, ఆర్థి కంగా భవిష్యత్‌పై పడే ప్రభావాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తూ పిల్లలకు అవగాహన కల్పించారు. బాల్యం ఎంతో అందమైన దని ఈ పరిస్థితుల్లో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమ శిక్షణ తో చదువుపై దృష్టి సారించాలని తెలుపారు. తల్లితండ్రులు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తమ పిల్లల యొక్క భవిష్యత్తు కార్యాచరణ పై దృష్టి సారించి వారి యొక్క జీవితాల్లో వెలుగులు పొందే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ పేరుతో అనేకమంది మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువకులను వారిలో పరివర్తన్ కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్‌పి కె శివరాం రెడ్డి, ఎస్‌బి సిఐ రాము, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్ఐ లచ్చి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒకి వినతిపత్రం అందజేత



# బిటి రోడ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం/డిండి :**

రోడ్డు సరిగ్గా లేక గత రెండు వారాలుగా కందుకూరు డిండి బస్సు డిండి మండల కేంద్రానికి రాకపోవడం వల్ల విద్యార్థులు బడికి, కాలేజీలకు రావాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రోడ్డు గుంతలు పూడ్చి బస్సు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎంపిడివో వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్‌కుమార్‌లు మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా సింగరాజుపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు రావడం వల్ల రోడ్డు మొత్తం నీటితో నిండిపోయిందని బస్సు డిండి రెండు వారాలుగా రాక విద్యార్థులు కాలేజీలు, స్కూల్‌లకు వెళ్లలేని పరిస్థితి ఉందని బస్సు వచ్చిన సింగరాజుపల్లి ప్రాజెక్ట్‌లో ఉన్న రోడ్డు మొత్తం ప్రమాదకరంగా ఉండడంతో బస్సు డ్రైవర్‌లు బస్సు నడపలేమని అంటున్నారని, తవక్లాపూర్ నుండి నగార దుబ్బతండా మీదుగా డిండికి బస్సు రావడానికి రోడ్డు గుంతలు పూడ్చి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బీటి రోడ్డు కోసం శిలాఫలకాలు వేశారని ఇప్పటికి బిటి వేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మం డల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, విద్యార్థులు రమేష్, సాయిచరణ్, ప్రమోద్, సిద్దార్థ్, అనిల్, సాగర్, శివ, వంశీ, సాయికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.



# నీటి భద్రతను మెరుగుపరచడానికి వనరుల పునరుద్ధరణ

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ:** నీటి భద్రతను మెరుగుపరిచి,వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి సహకరించే 7 వ చిన్న తరహా నీటి వనరుల గణన అలాగే 2వ జలాశయాల గణన కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో 7 వ చిన్న తరహా సాగునీటి వనరుల గణన, 2వ జలాశయాల గణన కార్యక్రమంపై ముఖ్య ప్రణాళిక అధికారి, సంబంధిత అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న మైనర్ ఇరిగేషన్ వనరులు, కుంటలు, ఆనకట్టలు,అలాగే ఉపరితల నీటి పథకాలను గుర్తించి వాటి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, వాటి నీటి భద్రతను మెరుగు పరచడానికి వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి చేయాల్సిన నీటి వనరుల పునరుద్ధరణ ,అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించేందుకు, అలాగే జాతీయస్థాయిలో డేటా బేస్‌ను అభివృద్ధి చేసే నిమిత్తం నీటి వనరుల గణన చేపట్టడం జరుగుతున్నదని ఆమె వివరించారు. దీని ద్వారా ప్రస్తుతం మైనర్ ఇరిగేషన్ వనరుల పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ గణన ఉపయోగపడుతుందని, అంతేకాక వనరులను పునరుద్ధరించడానికి ఉపయోగపడుతుందని, అందువల్ల వనరుల పునరుద్ధరణ, రైతులకు నీటి భద్రతతో పాటు, నీటి వాడకం సామర్థ్యం పెరిగితే వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని గణన కార్యక్రమాన్ని పూర్తి అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. ఇన్చార్జి సిపిఓ, డిఆర్‌ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్రారెడ్డి, ఎలక్ట్రిసిటీ అధికారులు, భూగర్భ జల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

### ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ సమావేశం

నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమావేశమై ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాలలో సంభవించిన ర్యాగింగ్ సంఘటనలపై చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తరువాయి 2లో

# స్వపరిపాలన దినోత్సవం

2



# చెడు వ్యసనాలను అలవాటు చేసుకోవద్దు

## ఎఎస్పి మౌనిక



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** చెడు వ్యసనాలను అలవాటు చేసుకోవద్దని దేవరకొండ ఏఎస్పి మౌనిక పాఠశాల విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని విష్ణుకాంప్లెక్స్ మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు ఏఎస్పి మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు చదివే దశలో ఆనందం, ఆహ్లాదం కొరకు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన విషయాలను అనుసరించి శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు. బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చదువుకునే వయస్సులో మత్తుపదార్థాలకు అలవాటు పడితే జీవితం అంధకారం అవుతుందని తరువాయి 2లో

## స్వపరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రంలోని శ్రీశాంతిని కేతన్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులు నిర్వహించారు. డిఇఓగా సిద్ధార్థ, ఎంఇఓగా బి.నేహాశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా మోక్షిత్, కరస్పాండెంట్‌గా రిషిత్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా, పిఈటి, అటెండర్‌లుగా పలువురు విద్యార్థులు ఉత్సాహంగా ఒక్కరోజు విధులు నిర్వహించి స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మినిస్టర్‌గా, కలెక్టర్‌గా, ఎమ్మెల్యేగా, డిఇఓగా, ఎంఇఓగా పాత్రలు వేసిన విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇండ్ల ధనమూర్తి, కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వర్‌రావు, ఇండ్ల అనిల్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ దోసపాటి యల్లయ్య, డైరెక్టర్ ఉప్పుల ఉప్పయ్య, ప్రధానోపాధ్యాయులు డి గోవర్ధన్, సిబ్బంది గోపిచందర్, రాధిక, సుజాత, సాధిక, హామీద, సరిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

## మూడు తులాల బంగారు పుస్తెలతాడు చోరీ



విచారణ చేస్తున్న పోలీసులు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారం పుస్తెలతాడు చోరి చేసిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం బంగారుగడ్డకు చెందిన శిరంశెట్టి లక్ష్మి అనే మహిళ మెడలో నుంచి సుమారు మూడు తులాల బంగారు పుస్తెల తాడును తన వెనుకాల నుంచి ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి మెడలో నుంచి అపహరించుకోని వెళ్లారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డిసెంబర్ 5న ఎన్‌జి కళాశాలలో జాతీయ సదస్సు




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** భవిష్యత్ తరాలపై విప్లవాత్మక ప్రభావం అనే అంశంపైన డిసెంబర్ 5న ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్ తెలిపారు.ఈ మేరకు రూపొందించిన పోస్టర్ను శుక్రవారం పట్టణంలోని ఎన్‌జికళాశాలలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి,కో కన్వీనర్ ఎస్‌పి వెంకటరమణలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐ, ఎంఎల్ భవిష్యత్ తరాలకు గొప్ప అవకాశాలను కల్పిస్తూ, పనులు సులభతరం చేసి, కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుందన్నారు. అదే సమయంలో ఈ శక్తివంతమైన సాంకేతికతను జవాబుదారీగా, నైతికంగా ఉపయోగించడం అతి ముఖ్యమైన సవాలుగా నిలుస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సు ఇన్నో సవాళ్ళను చర్చించి పరిష్కారాలను సూచించే దిశగా జరుగుతుందని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్, డాక్టర్ అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ మునిస్వామి,అకాడమిక్ కోఆర్డినేటర్ బి.నాగరాజు, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు ప్రసన్నకుమార్, డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రతను మెరుగుపరచడానికి వనరుల పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో నిర్ణయించారు. జిల్లా ఎస్‌పి శరత్ చంద్రపవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ, ఇన్చార్జి డిఆర్‌ఓ వై.అశోక్ రెడ్డి, డిఎస్‌పి శివరాం రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ ఆర్ రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త సురేస్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

**చదువే ధ్యేయంగా బాలికలు ధైర్యంగా ముందుకు**

చదువే ధ్యేయం గాబాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని, చిన్న వయసులోనే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకోవాలన్నారు. రోజుకు నిర్దిష్ట సమయం చదువుకు కేటాయించాలని, సోషల్ మీడియా మొబైల్ ఫోన్ ఇన్‌స్టాగ్రామ్‌ల వినియోగాన్ని పరిమితం చేయాలని, పుస్తక పఠనం ద్వారా నైపుణ్యాభివృద్ధి ఉన్నత లక్ష్యాలు నిర్ణయించి వాటిని సాధించే దిశగా ప్రతి రోజు కృషి చేయాలన్నారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే తక్కువ కాదని, భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని అన్నారు.చదువుకుంటే డాక్టర్లు, కలెక్టర్లుగా, తయారు కావచ్చని, మనసులో ఏది బలంగా అనుకుంటే ఆ విధంగా తయారవ్వవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వై అశోక్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి. సిడబ్ల్యుసి చైర్మన్ చింత కృష్ణ ,చైల్డ్ వెల్ఫేర్ సంస్థ నాగ సేన రెడ్డి ,డిసిపిఓ గణేష్, సరిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీజీ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**ప్రజాపక్షం/చండూరు:** అందరూ అనుభవించే బాల్యం భవవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరమని గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. నవంబర్ 14 జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా శుక్రవారం చండూరులోని గాంధీజీ విద్యా సంస్థలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని , అందుకు సూచికగా ప్రపంచమంతా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారని అన్నారు. మన దేశంలో నెహ్రూ కు పిల్లలలో ఉన్న భాందవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవాలు జరుపుకుంటారన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించిన ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, తరుణ్ మాస్టర్ ,విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న ఇందిరా పార్క్ వద్ద పెన్షనర్ల మహాధర్నా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల,పెన్షనర్ల బెనిఫిట్స్ చెల్లించకుండా పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య,పక్షపాత ధోరణి అవలంబిస్తున్నదని ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ రాష్ట్ర నాయకులు పన్నాల గోపాల్ రెడ్డి,కొంపల్లి బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు.పెన్షనర్ల బెనిఫిట్ సాధన కోసం ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం నల్లగొండలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మహాధర్నకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పెన్షనర్స్ పాల్గొని విజయవంతం చేయాలని పెరిషనర్లను కోరారు.2024 నుండి సుమారు పదివేల మంది పైగా రిటైర్ అయి 20 నెలలు గడిచినప్పటికీ వీరు దాచుకున్న డబ్బులు చెల్లించకపోవడం వలన ఆవేదనకులోనై దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 40 మంది చనిపోయారని తెలిపారు. నలగొండ జిల్లాకు సంబంధించి



రిటైర్ అయిన ప్రధానోపాధ్యాయులు సిలువేరు సత్యనారాయణ మతిస్థిమితం లేక ఐదు నెలలు అవుతుందని 35సంవత్సరముల సేవలందించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షనర్ల దాచుకున్న డబ్బులు తిరిగి ఇవ్వటానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాటి శ్యాంసుందర్ సుధాకర్ రెడ్డి, ఎండి ముజాయుద్దీన్, అలీ ఖాన్, రామకృష్ణారెడ్డి, సుధాకర్. కే వెంకట్ రెడ్డి, డి.భాస్కర్ రెడ్డి, దుర్గయ్య, గౌస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలలో మొబైల్ శిబిరాన్ని నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్‌పి శరత చంద్ర పవర్ సూచించారు.పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులకు జిల్లా క్షయ నివారణ కేంద్రం సహకారంతో ఆధునిక ఏఐ టెక్నాలజీతో కూడిన ఎక్స్ రే స్కానింగ్, ఇతర వ్యాధుల ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆరోగ్య కేంద్రంలో ఎస్‌పి ప్రారంభించారు. ఈ శిబిరంలో ఛాతికి సంబంధించిన వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ ఆర్ డిఎస్‌పి శ్రీనివాసులు,ఆర్ఐ సంతోష్, డాక్టర్ ప్రదీప్, రవిప్రసాద్, జమాల్, సూపర్వైజర్ బి.అనిల్ కుమార్, ఎం సైదులు, వెంకటరెడ్డి, సయాదుద్దీన్, ఇనాయత్ అలీ, లెనిన్ పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలను అలవాటు చేసుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. సెల్ ఫోన్‌తో ఆన్‌లైన్ గెమింగ్‌లకు అలవాటు పడకుండా పుస్తకాల పఠనంతో జ్ఞానాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, ఎంఈవో నాగేశ్వర్‌రావు, పోలీస్ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని రెయిన్ బో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, ఎస్‌కేఎస్ జీనియస్ స్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లల పట్ల ఆయనకు ఉన్న ప్రేమను స్మరించుకుంటూ ఈ వేడుకలను ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ వేషాదారణలతో అందరిని అలరించారు. ఈ బాలల దినోత్సవ వారోత్సవాలు 22వ తేది వరకు నిర్వహిస్తామని పాఠశాల యజామాన్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో పాఠశాల కరస్పాండెంట్ ఆనందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఫరిహీన్ సుల్తానా, ఎస్‌కేఎస్ జీనియస్ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి, ఉపాధ్యాయులు సరిత, చిన్ని, వనిత, కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు స్నాక్స్ పంపిణీ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని సీతారాంపురం అంగన్‌వాడి కేంద్రాల్లో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం సీడీపీవో మమత చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు వేషధారణలతో అలరించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడి టీచర్లు విజయ, గౌస్యా, నజీమాలు పాల్గొన్నారు. అనంతరం ఆలగడప జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని ఎవరైనా అలా చేస్తే శిక్షలు అనుభవించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడి టీచర్లు మణెమ్మ, సైదాబి, అరుణ, పద్మ, సునీత, వనజలు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా కేంద్రంలోని నేస్తం సొసైటి కార్యాలయ హెచ్ఐవి బాదిత చిన్నారులకు అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా తాటి మురళి సహకారంతో పౌష్టికహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమునికి ముఖ్యఅతిధులుగా డాక్టర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్‌టి డాక్టర్ హర్షం పాల్గొని మాట్లాడుతూ పిల్లలు అందరు నిరుత్సాహానికి గురికాకుండ మందులతో పాటు. మంచి పౌష్టికాహారాన్ని తీసుకుని దైర్యంగా,ఆరోగ్యంగా ఉండాలని మంచి ఉన్నతమైన చుదువులు చుదువుకుని భవిషత్తులో ఎంతో ప్రయోజకులు కొవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నహెచ్ఐవి బాదిత చిన్నారులకు, పెద్దలకు వేస్తం సొసైటీ అందిస్తున్న సేవలను కానియడారు. తమ వంతుగా సహయ సహకారులు అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యకంలో నేస్తం సొసైటి అధ్యక్షులు, కె వెంకన్న, డాట మేనేజర్ జలీల్, మధు,పిసి శ్రీనివాస్, సైదులు, రవి తదితరులు పాల్గొన్నారు.



## తేజ టాలెంట్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/కోదాడ: బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకోవడం చాల సంతోషంగా ఉందని తేజ టాలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ సోమా నాయక్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని తేజటాలెంట్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, దేశ నాయకుల వేషదారణలో పలువురిని ఆకట్టుకున్నారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల సెక్రటరీ సంతోష్‌కుమార్, ఇన్‌ఛార్జిలు రామ్మూర్తి, నవ్య, రేణుక, డైరెక్టర్లు జానకిరామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జయ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలు జయ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జయ చిన్నారులు వివిధ జాతీయ నాయకులు, దేవతామూర్తుల అవతారాలతో తయారై వేడుకలకు వన్నె తెచ్చారు. చాచా నెహ్రూ, భరతమాత, తెలంగాణ తల్లి రూపాలు వేడుకలకే ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను అలరించాయి. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ జయావేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు విద్యార్థులను అభినందించారు. సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ సంబరాలు



ప్రజాపక్షం/అర్వపల్లి : జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెల్పుల రమేష్, మాజీ జడ్‌పిటిసి కొౖరపిడత అవిలయ్య, మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, జిల్లా నాయకులు బైరబోయిన మహారాజ్, మార్కెట్ డైరెక్టర్ బైరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి



ప్రజాపక్షం/ గరిడేపల్లి : శుక్రవారం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరిడేపల్లి గ్రామం నందు శుక్రవారం టి.బి ఏసిఎఫ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.నరేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధి నయమవుతుందన్నారు. ముఖ్యంగా రెండు వారాల నుంచి దగ్గు, దగ్గినప్పుడు రక్తంలో చారికలు పడటం, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అంజయ్య గౌడ్, ఏఎన్‌ఎంలు కవిత, అంజలి, వెంకన్న, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని రామకోటితండ చార్లెట్ అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేసి, పిల్లలకు స్వీట్స్ పంచి పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుర్గం కరుణశ్రీ ఆశ్రమం పిల్లలకు ప్యాడ్స్, కంపాక్స్ బాక్స్‌లు పంపిణీ చేసి మాట్లాడారు. భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకుంటారని తెలిపారు. పిల్లల హక్కులు, విద్య, వారి సంక్షేమంపై అవగాహన పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు మీరు బాగా చదువుకొని గొప్పవారు కావాలన్నారు. అనంతరం ఇంత మంది పిల్లలకు పైగా ఇక్కడ చదివించి, కొంతమంది నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించి, వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి ఇంకా ఎన్నో చారిటి కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రజలకు అందిస్తూ సేవా చేస్తున్న చార్లెట్ ఆశ్రమం నిర్వాహకులు జాటోత్ డేవిడ్‌రాజు రంగమ్మలను శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి చిన్నవెంకటేశ్వర్లు, టాటాలైఫ్, స్టార్ హెల్త్ మేనేజర్ బచ్చలకూరి విక్రమ్ పాల్గొన్నారు.

## చార్లెట్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు



ప్రజాపక్షం/మునగాల: బాలల దినోత్సవం సందర్భంగా చార్లెస్ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అక్స్‌ఫర్డ్ డిక్షణరీలను శుక్రవారం మండల కేంద్రంలోని ట్రినిటి పాఠశాలలో అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్‌రాజు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మోడల్ పేట్రియేటిక్ కమ్యూనిటి కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషాదారణలో, ఉపాధ్యాయుల వేషాదరణలో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చార్లెట్ చారిట్రబుల్ పౌండర్ ప్రెసిడెంట్ జాటోతు డేవిడ్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండి కష్టపడి చదివితే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. బేతెస్థ పౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండి కష్ట పడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరస్వామి, వెంకట్, మహ్మద్, సావిత్రి, పాఠశాల డైరెక్టర్ వనజ, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాగునీటిరంగ శిల్పి విద్యాసాగర్ రావు



ప్రజాపక్షం/తుంగతుర్తి : తెలంగాణ సాగునీటి రంగ శిల్పి రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ అమరజీవి రామరాజు విద్యాసాగర్ రావు అని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం విద్యాసాగర్ రావు జయంతి సందర్భంగా మండల పరిధిలోని బండరామారంలో కార్యకర్తలతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి కృష్ణ, గోదావరి నది జలాలను ఎలా ఉపయోగించి బీడు భూములను సేద్యంలోకి తేవాలనే విషయాన్ని పుణికి పుచ్చుకొన్న మహనీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ వెంట నడిచిన వారిలో ముఖ్య నాయకుడిగా పనిచేసిన తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం నివాసి కావడం మనందరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులుసు ఉప్పలయ్య, కొల్లూరి మహేందర్, చల్ల సైదులు, ఆకారపు అంజయ్య పాల్గొన్నారు.

ప్రజాపక్షం/అర్వపల్లి : తెలంగాణ నీటిపారుదల రంగ నిపుణుడు రామరాజు విద్యాసాగర్ రావు జయంతి వేడుకలను మండల కేంద్రంలో జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ సబ్‌మార్కెట్ వద్ద గల ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సిగ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, నరసింగ కృష్ణమూర్తి, వెండి కృష్ణమూర్తి, ఎల్లంల కొమరెల్లి, కుంభం సత్తయ్య, మేకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలన దినోత్సవం

ప్రజాపక్షం/మునగాల: మండల కేంద్రంలోని సాయి గాయత్రి పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ వేషాధారణలో తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా మునగాల ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్, ఎంపివో నరేష్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే విద్యను పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అర్వపల్లి ఉషారాణి, ప్రిన్సిపాల్ రణబోతు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మార్పు కోసం మండిన అగ్నికణం చండ్ర పుల్లారెడ్డి



ప్రజాపక్షం/కోదాడ: హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 19న ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చండ్రా పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అన్నారు. శుక్రవారం కోదాడలోని స్థానిక లాల్ బంగ్లాలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో చండ్రా పుల్లారెడ్డి వర్ధంతిని విజయవంతం చేసేందుకు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ కర్నూలు జిల్లా వెలుగోడులో పుట్టి ఇంజనీరింగ్ విద్యను మధ్యలో వదిలేసి స్వతంత్ర్య పోరాటంలో అడుగు పెట్టిన మహానుభావుడు అని, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని సత్తాను చాటాడని, తదనంతరం పార్లమెంటరీ పంథాను ఈసడించి దీర్ఘకాలిక సాయుధ ప్రజాయుద్ధ పంథా ద్వారానే ఈ వ్యవస్థను మార్పు జరుగుతుందని నమ్మిన ఏకైక వ్యక్తి చండ్రా పుల్లారెడ్డి అన్నారు. ఈనెల 19న హైద్రాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి వి.నర్సింహరావు, రైతుకూలి సంఘం నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, పోకల మైసయ్య, వీరబాబు, ఖాసీం, రవితేజ, సురేష్, చోటు పాల్గొన్నారు.

## అక్రమ కేసులను ఎత్తివేయాలి

ప్రజాపక్షం/అర్వపల్లి : మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్ధతు ధరతో కొనుగోలు చేయాలని ఖమ్మం కలెక్టరేట్ ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు పోలెబోయిన కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నష్టపోయిన రైతాంగం తమ బాధను కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం కోసం కలెక్టరేట్ ముందు శాంతియుతంగా ధర్నా చేస్తుంటే పోలీసులు అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాపక్షం/అర్వపల్లి : నేడు మండల కేంద్రంలో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయంకు మండల ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఇ శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని అర్వపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని జాజిరెడ్డిగూడెం ఏజియల్ ఫీడర్‌కు అడివేముల, కోడూరు పరిధిలోని కొమ్మాల విద్యుత్ లైన్‌కు ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న నేపథ్యంలో విద్యుత్‌లో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : 2025–26 విద్యా సంవత్సరానికి 9, 10వ తరగతి బిసి, ఈబిసి డే స్కాలర్ విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌కు అర్హత గల విద్యార్థులు ఇపాస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి నర్సిములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కరికి రూ.4వేల చొప్పున ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ మంజూరు చేయబడుతుందన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ ప్రతం (గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1లక్షా 50 వేల లోపు పట్టణ ప్రాంతాల వారికి రూ.2లక్షల లోపు ఆదాయం కలిగి ఉండాలి), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాసుబుక్ కాపి, స్టడి సర్టిఫికెట్ కాపీలు దరఖాస్తు వెంట జతపర్చి సంబంధిత ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ధృవీకరణతో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, సూర్యాపేట నందు సమర్పించాలని కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజాపక్షం/గరిడేపల్లి : రంగాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్థానిక స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఒక్కరోజు ఉత్సాహంగా పనిచేశారు. పిల్లల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి ఆటపాటలతో అభినయ గేయాలు, కథల పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. విజయీభవ ట్రస్ట్ కోదాడ ఆర్థిక సహకారంతో వాటర్ బాటిల్స్ బహుమతులుగా అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు చారుగుండ్ల రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్ సుగుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆపరేటర్ ఇన్స్పెక్టర్ దశరథ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామంలో కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా బబ్బూరి సాగర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బంధారపు శ్రీరాములు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుండు అంజయ్య గౌడ్, డైరెక్టర్లుగా బబ్బూరి శ్రీరాములు గౌడ్, ముద్దసాని అశయ్య గౌడ్, మాట్టూరి సోమేష్ గౌడ్, నీల చిన్న పోశెట్టి గౌడ్, బబ్బూరి ఉపేందర్ గౌడ్, బబ్బూరి చందు గౌడ్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బబ్బూరి సాగర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందే విధంగా క్రుషి చేస్తానని చెప్పారు. అలాగే గ్రామంలో గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనవంతుగా గౌడ కులస్తులు సమావేశం ఏర్పాటు చేసుకునుటకు గౌడ భవనం నిర్మించుటకు తన వంతు సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నీల ఓంప్రకాష్ గౌడ్, కల్లెం కృష్ణగౌడ్, నీల పోశెట్టి గౌడ్, మద్దసాని వెంకటేష్ గౌడ్, నీలా సత్యనారాయణ గౌడ్, బబ్బూరి పోశెట్టి గౌడ్, బబ్బూరి పెద్ద సురేష్ గౌడ్, బబ్బూరి బబ్బూరి దుమ్ గౌడ్, నీల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కోసం రైతులు పడిగాపులు



ప్రజాపక్షం/తుర్కపల్లి :ధాన్యాన్ని పిఎసిఎస్, ఐకెపి సెంటర్లకు తీసుకువచ్చి కొనుగోలు కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, వెంటనే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. మండలంలోని ములకలపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పిఎసిఎస్ సెంటర్ ను పరిశీలించారు. మండల వ్యాప్తంగా సొసైటీ ఐకెపి సెంటర్లను ప్రారంభించినగాని కొనుగోలులు మాత్రం నత్త నడకన నడుస్తున్నాయని, వెంటనే వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు కష్టపడి పండించిన పంటకు మిల్లర్లు అధికారులు కొమ్మక్కై ఏ గ్రేడ్ ఉన్న బి గ్రేడ్ అని రాయడం శోచనీయమని, మండల వ్యాప్తంగా రైతులు కోట్ల రూపాయలు నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, గుండెబోయిన వెంకటేశం, సిల్వర్ పెంటయ్య, జేరిపోతుల కర్ణాకర్, కోట నాగరాజు, రైతులు గుండెబోయిన బాల మల్లయ్య, భూక్య లాలు,లక్ష్మి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని బ్రాహ్మణవాడలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన విశ్వహిందూ పరిషత్‌ను బలోపేతం చేయాలని చెప్పారు. అన్ని దేవాలయాల్లో సత్సంగాలు నిర్వహించాలని దేవాలయం కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హిందూ సమాజం 1000 ఏళ్లుగా దాడులను ఎదుర్కొంటూ అజేయంగా నిలుస్తుంది అంటే దైవం మనకు అండగా ఉంది అని తెలిపారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రి జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్, సహకార్యదర్శిగా భువనగిరి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా సుక్కల శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మ, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ గా బింగి భరత్, జిల్లా సహ గోరక్ష ప్రముఖ్ గా కూర వెంకటేష్, విశ్వహిందూ పరిషత్ యాదాద్రి ప్రఖండ కార్యదర్శిగా దూశెట్టి పవన్, బజరంగ్దళ్ భువనగిరి నగర సంయోజక్ జడల అక్షయ్, సహసంయోజక్ విక్రమ్, దుర్గా వాహిని భువనగిరి నగర సంయోజకగా కోల ప్రణీతలను నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో మాతృ శక్తి తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక్ సిద్ది శ్రీవాణి, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి, సహకారదర్శి గరిశ శేఖర్ బురుగు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనంతరెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ పెదగాని శ్రీనివాస్, అర్చక పురోహిత ప్రముఖ్ ఆకుల అనిల్ విశేష సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్, విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, మాతృ శక్తి జిల్లా సంయోజక బొక్క అరుణ జ్యోతి వైజయంతి, బజరంగ్దళ్ జిల్లా కోకన్వీనర్ గోగు రవి, గోరక్ష ప్రముఖ్ నమిలి నవీన్, విశ్వహిందూ పరిషత్ భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, భువనగిరి ప్రఖండ పూర్తి సమయ కార్యకర్త శ్రీనివాస్, పోత్నాక్ హేతిష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు మారినా బతుకులు మాత్రం మారడం లేదు



ప్రజాపక్షం/మోటకొండూరు :పాలకులు ఎంతో మంది మారినా గ్రామాల్లో ప్రజల బ్రతుకులు మారడం లేదని, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల జరుగక పోవడంతో రెండేళ్ళుగా పారిశుధ్యం పడకేసిందని స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూరు మండలంలోని పిట్టల గూడెం, ఆరెగూడెంలలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నెలకొన్న సమస్యలపై ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని, పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. డంపింగ్ యార్డ్‌ను పూర్తిస్థాయిలో కొనసాగించాలని గ్రామంలో ప్రజల వద్ద సేకరించిన చెత్తను ప్రైవేటు భూములలో పోయరాదని నూతనంగా నిర్మించిన వైకుంఠధామం స్మశాన వాటికను వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటి సభ్యులు బోలగాని జయరాములు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, శాఖ కార్యదర్శి కొల్లూరి రమేష్, నగేష్, శ్రీహరి, నాగరాజు, రమేష్, కాలియా విజయ్, గ్రామ ప్రజలు గాజుల జ్యోతి, మారబోయిన సత్య లక్ష్మి, గాజుల బాలమణి, కొల్లూరు జ్యోతి, గాదెగాని అందాలు, అచ్చమ్మ, మౌనిక, బాలమణి, బాలమ్మ, లక్ష్మి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాపక్షం/రామన్నపేట: మండలంలోని కక్కిరేణి గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠాలలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పావని జయప్రకాశ్ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలల దినోత్సవంపై ప్రత్యేకంగా వ్యాసరచన నిర్వహించి, బహుమతులు అందచేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో కామినేని ఆసుపత్రి సహకారంతో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, బి.ఉపేందర్, జి.గోపాల్‌రెడ్డి, రాజన్‌బాబు, శ్రీనివాస్‌రావు, భద్రయ్య, స్వర్ణలత, ప్రశాంతి, సామాజిక కార్యకర్త వేముల సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**మునిపంపుల జడ్పీహెచ్ఎస్‌లో...**

మండలంలోని మునిపంపుల జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడుస్వామి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు



ప్రజాపక్షం/ రామన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంధాలయ వారోత్సవాలను గ్రంధాలయ సమాచార శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఇటువంటి గ్రంధాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పలు పుస్తకాలు ఈ గ్రంధాలయంలో ఉన్నాయని తద్వారా వాటిని అధ్యయనం చేసి పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలని కోరారు. గ్రంధాలయ సమాచార విజేతలుగా నిలవాలని కోరారు. గ్రంధాలయ సమాచార శాస్త్ర విభాగ అధిపతి, డాక్టర్ రాచమళ్ల శ్రీను మాట్లాడుతూ 14 నుంచి 20వ తారీఖు వరకు గ్రంధాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు పుస్తక ప్రదర్శన, రెండవ రోజు వ్యాసరచన, మూడవ రోజు వకృత్వ పోటీల, నాలుగవ రోజు పాటల పోటీ, ఐదవ రోజు క్విజ్, చివరి రోజు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, చిన్నబాబు, తండు కృష్ణకౌండిన్య, అనిత, కిషన్, బ్రహ్మం, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, శ్రీదేవి, బసవయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపిఓ దినాకర్, ప్రధానోపాధ్యాయులు, గ్రామా సెక్రటరీ, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భువనగిరిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించిన సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆవేస్ చిస్తీ బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భువనగిరిలో సంబరాలు

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు యాట వెంకటేష్ ఆధ్వర్యంలో వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా బీహార్ ప్రజలకు భువనగిరి బీజెపి నుండి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభివృద్ధి పరంగా ముందుకు వెళ్లడాన్ని బీహార్ ప్రజలు గుర్తించి కేవలం బిజెపి నరేంద్ర మోడీ సారధ్యంలోనే బీహార్ అభివృద్ధి చెందుతుందని గుర్తుంచుకొని ఓటు వేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జనగాం నరసింహ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్,నర్సింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో 14 నవంబర్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి, నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి 17 సంవత్సరాలు మొట్టమొదటి ప్రధానమంత్రిగా పనిచేసి పంచశీల సూత్రాలను అమలు చేసి దేశానికి ఎనలేని సేవ చేశారని, భారత రత్న అయ్యారని కొనియాడారు. వారి స్ఫూర్తితో మనమంతా దేశభక్తిని కలిగి ఉండి భారతదేశానికి సేవ చేయాలని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దబడాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన వకృత్వ క్విజ్ మరియు చిత్రలేఖనము పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సంబరాలు

**ప్రజాపక్షం/హాలియా :** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో హాలియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్, హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి గెలుపు సంబరాలు చేశారు. హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరాగాంధీకి విగ్రహానికి పూలమాల వేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహార్ మోహినిద్దీన్, ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, తక్కెలపల్లి సైదులు, నకిరేకంటి సైదులు, రెడ్ల నరసింహ, రంజిత్, నాగేష్, గోవర్ధన్, తోడేందుల రాజా శేఖర్, జంపాల అరవింద్, లింగాల మహేష్, వెంకటయ్య, శేఖర్, విగ్నేష్, లింగారెడ్డి, కోటేష్, హరి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సన్‌షైన్‌లో బాలల దినోత్సవం




**ప్రజాపక్షం/చండూరు మున్సిపాలిటీ :** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో నవంబర్14 పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి సన్‌షైన్ విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సులతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆహ్లాద పరిచాయి. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా , ప్రిన్సిపాల్ రవి కాంత్ ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచిన సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణులు బాణ సంచాలు పేల్చి శుక్రవారం సంబరాలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుముల అంజి, అక్రమ్, సీనియర్ నాయకులు చిట్టి,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు హరి, చాంద్ బాషా, పోలేపల్లి అంజి, నాగు నాయక్, అనుముల సాలయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునితపై భారీ మెజార్టీ 24,729 ఓట్లతో గెలవడంతో మండల కేంద్రంలో శుక్రవారం ఎంఎల్‌ఏ బాలునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కైసర్‌ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ్యానాయక్, కాంగ్రెస్ నాయకులు గంధం సురేష్, కోట్ల జగదీష్‌పటేల్, జగన్‌నాయక్, రాజునాయక్, బొడిగె శంకర్ గౌడ్, రవినాయక్, జితేందర్, పాండునాయక్, శ్రీను, వెంకటయ్య, రాజేష్, నిరంజన్, వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, సురేష్, కృష్ణ, రామస్వామి, అందుగుల లింగయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా నార్కెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణా సంచలతో సంబరాలు జరుపుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెర్రీపోతుల భరత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మట్టపల్లి నాగరాజు, గడ్డం పశుపతి,ఇడుకుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి రావుల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్‌కు ప్రభుత్వం తరపున పెద్ద ఎత్తున సబ్సిడీ ఇస్తుంది. డ్రిప్ పరికరాలకు గాను ఎస్‌సి,ఎస్‌టి రైతులకు 100,బీసీ రైతులకు 90 శాతం, ఓసి రైతులకు 80 శాతం రాయితీ వస్తుంది. అదనంగా ఐదు శాతం జీఎస్‌టి అందరూ కట్టాల్సి ఉంటుంది. గతంలో 18 శాతం జీఎస్‌టిని ఇప్పుడు ఐదు శాతానికి కుదించారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట వేసిన తర్వాత అంతర పంటల సాగు, ఎరువుల నిమిత్తము ఎకరాకు రూ.4200లను నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం. ఇస్తుంది. ఆయిల్ ఫామ్ సాగు ఒకసారి నాటితే పంట దిగుబడి నాలుగవ సంవత్సరము నుండి మొదలై 30 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ ఫామ్ అని అన్నారు. రెండు వందలు విలువ గల ఆయిల్ ఫామ్ మొక్కలను కేవలము రూ.20కే ఒక్క ఆయిల్ ఫామ్ మొక్కను రైతులకు ప్రభుత్వము ఇస్తుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాహోస్ ,ఏఈఓ విజయ్,పతాంజలి ప్లాంటేషన్ అధికారి భానుచందర్,మానిటరింగ్ అధికారి శరత్ కుమార్,సీఈఓ రావిరాల శ్రీనివాస్, పిఎసిఎస్ సిబ్బంది సందీప్,పరమేష్,పతాంజలి ఫీల్డ్ అసిస్టెంట్ కలకొండ యాదయ్య రైతులు పాల్గొన్నారు.

# జాడో చలో యాత్రను విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అన్సారి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** అమ్‌ఆద్మీపార్టీ ఆధ్వర్యంలో నేటి నుంచి ప్రారంభమయ్యే జాడో చలో యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అన్సారి నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అమ్‌ఆద్మీపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమ్ ఆద్మీ జాతీయ పార్టీ,స్టేట్ ఇన్చార్జి ప్రియాంక కట్కర్జి పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా జాఢో చలో యాత్రను ప్రారంభించడం జరుగుతుందని యాత్ర ముఖ్య ఉద్దేశం తెలంగాణలో అమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామీణప్రాంతాల్లో యాత్రను నిర్వహించడం జరుగుతుందని ఈ యాత్రలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఈ పార్టీ తరపున పోటీ చేయడం జరుగుతుందని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

# 22న సుబ్రహ్మణ్యేశ్వర నూతన విగ్రహ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కార్తీక శుక్రవారం సందర్భంగా ఈనెల 22,23 నిర్వహించే సుబ్రహ్మణ్యేశ్వర నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్లగొండలోని గొల్లగూడ రైల్వే స్టేషన్‌రోడ్‌లో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం శ్రీపార్వతి శివ పంచాయతన రామలింగేశ్వర దేవాలయంలో నవగ్రహ జీర్ణోదరణ కార్యక్రమం గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహహోమం, గోవు పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం సామూహిక కుంకుమ అర్చన నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పూర్ణహుతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 22, 23 తేదీలలో నిర్వహించే నవగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయగలరని శివాలయం అర్చకులు కోట నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్ నూనె రంగయ్య,కమిటీ సభ్యులు పాణేం వెంకట్ రావు, అంజయ్య గౌడ్,అడివప్ప వెంకన్నా, సత్యనారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# యాదవ ఒగ్గు పూజారుల జిల్లా కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మునుగోడు:** యాదవ ఒగ్గు పూజార్ల జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలో సత్య ఫంక్షనల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ శ్రీమల్లికార్జున స్వామి యాదవ ఒగ్గు పూజారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మక్కపల్లి రాజమల్లుయాదవ్ పాల్గొని ఒగ్గు కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆసంఘ నూతన అధ్యక్షునిగా తాటికొండ సత్తయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శిగా తలారి లక్ష్మయ్య యాదవుతో పాటు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ముందుగా స్థానిక మార్కెట్ యాడ్ నుండి ఫంక్షనల్ వరకు కళా ప్రదర్శన నిర్వహిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాస్ యాదవ్, సాయి కృష్ణ యాదవ్, దాం వెంకన్న యాదవ్, వంగూరు కుమార్ యాదవ్, నక్క ప్రశాంత్ యాదవ్, కొమ్ము ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలే గెలుపునకు నాంది

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలే నవీన్‌యాదవ్ గెలుపునకు నాంది అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో నవీన్‌యాదవ్ గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు శుక్రవారం చౌరస్తా వద్ద మిఠాయిలు పంపిణి చేసి బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకోని స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనకు తిరుగు లేదని ప్రజలు నిరూపించారని అన్నారు. ఈ విజయం బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, నాయకులు పొదిల శ్రీనివాస్, పోలగాని వెంకటేష్‌గౌడ్, కాకునూరి బసవయ్య, సలీం, ఆరిఫ్, సిద్దునాయక్, అజార్, రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## నేటినుంచి చేప పిల్లల పంపిణీ షురూ

**ప్రజాపక్షం/నందికొండ:** 2025–26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి రాయితీతో అందజేస్తున్న చేప పిల్లలను నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో వొదిలే కార్యక్రమాన్ని నేటి నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. రాజారాం తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని కమిటీ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో భాలలదినోత్సవ వేడుకల శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు సాంస్కృతిక, వక్తృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించే విధంగా పాఠశాలలో ప్రతినెల క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత తెలిపారు ఈ కార్యక్రమంలో సిస్టర్ మథీన, సిస్టర్ శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలసత్వం ఉండొద్దు

**ప్రజా పక్షం/మర్రిగూడ:** మండల ప్రజా పరిషత్ భవన్‌లో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమీక్ష సమావేశము నిర్వహించారు. సమావేశానికి జిల్లా పంచాయితీ అధికారి కె.వెంకయ్య మాట్లాడుతూ రోజువారి విధులు, శానిటేషన్, పన్నుల వసూలు, డంపింగ్ షెడ్ నిర్వహణ, విధి విధానాలపై చర్చ, రోజువారీగా గ్రామాలలో సమస్యలను తెలుసుకుంటూ ఉండాలని విధి నిర్వహణలో అలసత్వము వహించితే కఠిన చర్యలు కూడా ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సిజి మున్నయ్య, డివిజనల్ పంచాయితీ అధికారి శంకర్ నాయక్, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు వివిధ వేషాదారణలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూర పాండు కృష్ణ, ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలలు క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి









**ప్రజాపక్షం/హాలియా:** బాలలు క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాన్ని సాధించవచ్చని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఆటలు పోటీలు, క్విజ్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ప్రతి విద్యార్థి లక్ష్యాలు ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని సూచించారు. అంతకుముందు పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వచించిన పలు సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహాచారి, రవీంద్ర చారి, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, సంధ్య, ఉమారెడ్డి, వినోద, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో..**

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకోవడంతోపాటు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ విచ్చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు కలిసి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్, మీ న, తల్లిదండ్రులు జిల్లా శంకర్, నడిమింటి జంగయ్య, అంబాల రమేష్, జిల్లా సురేష్, సంధ్య, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీ యుపిఎస్ పాఠశాలలో..**

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని రంగుండ్ల తండలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగాపాఠశాలలో విద్యార్థులు వివిధ వేశాధారణలో అలరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు ఆటల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు స్వీట్లు అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకోవడానికి గల కారణాలను తెలియజేస్తూ పండిత జవహర్ లాల్ నెహ్రూ గురించి చెప్పారు, విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాగ్రాలకు చేరుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, రాజేష్, విజిత, రజిత, చైతన్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి విజయోత్సవ ర్యాలీ

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డిఏ కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ ని పట్టణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలు భారతీయ జనతా పార్టీ వెంట ఉన్నరనడానికి బీహార్ ఎన్నికలే నిదర్శనమన్నారు.ఓట్ల చోరి అంటూ హడావుడి చేసిన రాహుల్ గాంధీని ప్రజలు పట్టించుకోలేదన్నారు. టపాకాయలు కాల్చి,మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబిసిమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, మాజీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్,మండల ఉపాధ్యక్షుడు నోముల రాజు, ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్,సీనియర్ సిటిజన్ పాల్వాయి భాస్కర్ రావ్ ముంత నర్సింహా మండల కార్యదర్శి తోటకూరి శివకుమార్, నడింపల్లి పార్థసారథి,పాలకూర రమేష్, పల్లెర్ల నాగరాజు, ప్రశాంత్, రావుల తిరుమలేష్,చెరుకు శివ, ఇట్టబోయిన మహేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తరలించే ప్రతిపాదన విరమించుకోవాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** అనాజిపురం గ్రామంలోని ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని మార్చాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గోపయ్యకు ఘన నివాళి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిరసనవాడ వెంకన్న, సైదులుల తండ్రి శిరసనవాడ గోపయ్య అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య పూలమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు నల్లబోతు సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్లు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి, చిరుమర్తి నరసింహ, బొడిగె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో మార్పు కోసం 12కి.మీ పాదయాత్ర

జానకిరాంచౌదరి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు, ఆరోగ్యానికి ఉపయోగపడే నడక, వ్యాయామం చేయాలని సీనియర్ రాజకీయవేత్త జానకిరాంచౌదరి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. మిర్యాలగూడకు చేరిన సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల ఆరోగ్యానికి ఉపయోగపడే నడక, వ్యాయామం చేయాలని కోరారు. మత్తు పానియాలు, గంజాయి వంటి దురాలవాట్లకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. యువత చదువుతోపాటు పోటీ పరీక్షల్లో రాణించాన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ధనావత్ సైదానాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్, ధనావత్ గగన్‌నాయక్, మక్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ నరసింహ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/నల్లగొండ(తిప్పర్తి):** తిప్పర్తి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దేశగాని నరసింహ చిన్న వయసులో చనిపోవడం బాధాకరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.తిప్పర్తి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డర్ అసిస్టెంట్ గా పని చేసే నల్గొండ మండలం, దోమలపల్లి కి చెందిన దేశ గాని నరసింహ రెండు రోజుల క్రితం తలనొప్పితో ముందుగానల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనంతరం ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి వెళ్లారు.అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు.విషయం తెలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం దోమలపల్లి వెళ్లి నరసింహ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం దేశగాని నరసింహ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ నరసింహ చిన్న వయసులో మరణించడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం తరఫున రావాల్సిన బెనిఫిట్స్ అన్నింటిని త్వరగా వచ్చే విధంగా చేయడమే కాకుండా, కుటుంబంలో అర్హత ఉన్నవారికి ఉద్యోగావకాశం కల్పిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్లగొండ ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ పరశురాం, తిప్పర్తి తహసిల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## తప్పి పోయిన విద్యార్థిని అప్పజెప్పిన 100 కాల్ టీం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నల్గొండ లో స్కూల్ నుండి తప్పిపోయిన విద్యార్థి ని స్కూల్‌కు మరల అప్పజెప్పిన నార్కట్ పల్లి 100 కాల్ పోలీస్‌లు. వివరాల్లోకి వెళ్ళితే నల్లగొండకు చెందిన ఏకలవ్య స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి రావుల ప్రదీప్ స్టడీ అవర్ సమయంలో స్కూల్ నుండి బయటకు వచ్చి అర్ధరాత్రి 12 గంటలకు నార్కట్ పల్లి బస్టాండ్ వద్ద ఒంటరిగా ఉండటానికి గమనించిన నార్కట్ పల్లి డయల్ 100టీమ్, అతన్ని విచారించగా స్కూల్ నుండి ఎవరికీ చెప్పకుండా వచ్చినట్లు విద్యార్థి చెప్పడంతో ఏకలవ్య స్కూల్ కారస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డికి సమాచారం అందించారు. సమాచారం తెలిసిన వెంటనే వచ్చిన స్కూల్ యాజమాన్యంకు విద్యార్థి ప్రదీప్‌ను సురక్షితంగా ఏఎస్ఐ ఆంజనేయులు,కానిస్టేబుల్ మహేష్ లు అప్పజెప్పారు.

## తుర్కపల్లిలో చిల్డ్రన్స్ డే వేడుకలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు అందరినీ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయులు లావణ్య, శైలజ, రాజేశ్వరి, కల్పన, శిరీష, రామలీల, స్వీటీ రెడ్డి, సబిత, నవనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదరణ చిల్డ్రన్స్ హోమ్‌లో స్టడీ మెటీరియల్ అందజేసిన ఎస్సై



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని ఆదరణ చిల్డ్రన్స్ హోమ్స్‌లో బాలల దినోత్సవం సందర్భంగా ఎస్సై మహమ్మద్ తక్యుద్దీన్ విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంచి చదువులు చదువుకొని సమాజంలో మంచి పేరు, మంచి స్థాయిలో ఉండేలా భవిష్యత్తుకు అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గుగులోతు రవి, షేక్ మీరా హుస్సేన్, చేతరాజు శ్రీను, నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.